క్లుప్తంగా

నేడు బల్దియాలో వైద్య శిబిరం

వరంగల్ అర్బన్: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో గురువారం ఉదయం వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సీఎంహెచ్‌ఓ రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బల్దియా పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి రూ.1.53 కోట్లు విడుదల

నయీంనగర్: వరంగల్ – సిద్దిపేట – కరీంనగర్ రహదారిని అనుసంధానం చేయడంలో ప్రధానమైన హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, బ్యూటిఫికేషన్ కోసం కుడా (కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) రూ.1.53 కోట్లు విడుదల చేసింది. ఈమేరకు అందుకు సంబంధించిన పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియల్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి బుధవారం అందజేశారు.

డీఎంహెచ్ఓకు సన్మానం



ఎంజీఎం: హనుమకొండ డీఎంహెచ్‌ఓగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ లలితాదేవిని టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి సోమయ్య, ప్రతినిధులు పుల్లూరి వేణు, కత్తి రమేష్, నీవస్ పాల్గొన్నారు.

కేయూలో పీహెచ్‌డీ ప్రవేశం పొందిన డీఎస్‌ఓ

కేయూ క్యాంపస్: కేయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి (డీఎస్‌ఓ), అంతర్జాతీయ రెజ్లింగ్ కోచ్ గుగులోతు అశోక్‌కుమార్ ప్రవేశం పొందారు. నిట్ వ్యాయామ విద్య విభాగం ప్రొఫెసర్ రవికుమార్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేయనున్నారు.

కోర్టుకు హాజరైన నాయకులు

మడికొండ: మడికొండ గ్రామంలోకి భారీ వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు స్థానిక నాయకులు అంబేడ్కర్ సెంటర్ వద్ద గతంలో నిరసన తెలిపారు. దాంతో వారిపై కేసు నమోదు కాగా, కోర్టులో బుధవారం హాజరైయ్యారు. పొనగోటి వెంకట్‌రావు, దువ్వ నవీన్, బొల్లికొండ వినోద్, వస్కుల మౌళి, మాచర్ల రంజిత్ ఉన్నారు.

సమాధులు కూల్చడం సరికాదు

వరంగల్ అర్బన్: అభివృద్ధి పనుల పేరిట వరంగల్ అండర్ రైల్వేగేట్ శాకరాశికుంట హిందూ శ్మశాన వాటికలోని సమాధులను కూల్చివేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ఈమేరకు బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, కుసుమ సతీష్, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బుధవారం అందజేశారు. సమాధులు కూల్చివేసిన ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కాళోజీ కళాక్షేత్రానికి చుక్క సత్తయ్య పేరు పెట్టాలి

హన్మకొండ అర్బన్: నగరంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రానికి ప్రముఖ ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య పేరు పెట్టాలని కురుమ సంఘం, ఒగ్గు కళాకారుల సంఘం నాయకులు కోరారు. ఈమేరకు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశంతో కలిసి కలెక్టర్ ప్రావీణ్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల సంపత్, గొరిగె మల్లేష్, ఏజీపీ ధర్మయ్య, రవి, మధు, చుక్క సత్తయ్య, ఆంజనేయిలు, రేవు కిష్టయ్య, పర్వతాలు, పోతరాజు రమేష్ తదితరులు ఉన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు



వరంగల్ చౌరస్తా / రామన్నపేట: వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వరంగల్ బస్‌స్టేషన్, రైల్వే స్టేషన్, లక్ష్మీపురం ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సోదాల్లో పలు పాన్ షాపుల నుంచి సుమారు రూ.3,500 విలువ కలిగిన గుట్కాలు, రమేష్ కిరాణం షాప్‌లో సుమారు రూ.10 వేల విలువ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ నందిరాంనాయక్ తెలిపారు.

పిల్లల కోసం కొంత సమయం

హన్మకొండ: తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యురాలు కె.అనితారెడ్డి సూచించారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని వాగ్దేవి స్కూల్‌లో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో ఏ విధంగా జీవించాలో పిల్లలకు తల్లిదండ్రులు వివరించాలన్నారు. పాఠశాల చైర్మన్ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



హన్మకొండ: దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు



మడికొండ చౌరస్తాలో..



దీన్‌దయాళ్‌నగర్‌లో..

హన్మకొండ: భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త పండిట్ దీన్‌దయాళ్ జయంతిని హనుమకొండ హంటర్‌రోడ్డులోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు, నాయకులు అరణ్యారెడ్డి, జైపాల్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

మడికొండ చౌరస్తాలో..

మడికొండ: దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని మడికొండ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ పొనగోటి పాపారావు, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, నాయకుడు పొనగోటి వెంకట్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం మహేందర్, 46, 64వ డివిజన్ల అధ్యక్షులు పిట్టల రమేష్, దువ్వ నవీన్, బొల్లికొండ వినోద్, కెటిక సదానందం, కందుకూరి బాలరాజు, వస్కుల మౌళి, నిఖిల్‌రావు, మాచర్ల రంజిత్, కుమార్‌బాబు, బైరపాక వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో..

కాజీపేట అర్బన్: 31వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్‌నగర్‌లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు పెరుగు సురేష్ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బండి సదానందం, బాబురావు, చంద్రపాల్, ధనలక్ష్మి, పావని, మౌనిక, శివ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు ఏబీ బర్ధన్ జయంతి



బర్ధన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: సీపీఐ జాతీయ నాయకుడు ఏబీ. బర్ధన్ శత జయంతి ఉత్సవాలను వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ మాట్లాడుతూ బర్ధన్ ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గన్నారపు రమేష్, గుండె బద్రి, ల్యాదెల్ల శరత్, యాకూబ్, నామోజు వెంకటాద్రి, కలకోట్ల రాజు, నాగవెల్లి శంకర్, సిలువేరు రాజేష్, ఇనుగాల శ్వేత, ఇసంపెల్లి వీరస్వామి, సిలువేరు అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



ధర్నా చేస్తున్న సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు

హన్మకొండ: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లకు నిరసనగా సీఐటీయూసీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బ్లాక్ డేను బుధవారం నిర్వహించి కార్మిక కోడ్‌ల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు కోడ్‌లు తీసుకువచ్చి కార్మికవర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని ధ్వజమెత్తారు. వాటివల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య, కార్మిక నాయకులు పుల్ల అశోక్, బొల్లారపు సంపత్, రజిత, ఎ.యాకయ్య, ఎ.మల్లయ్య, మంద మల్లేశం, కారు ఉపేందర్, సంపత్, వెంకట్, డి.భాను నాయక్, గుంటి రాజేందర్, ఆర్.పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌మేళా, యువజనోత్సవాల్లో ప్రతిభ



మడికొండ: అవార్డు అందుకుంటున్న విద్యార్థినులు



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మడికొండ: జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 24వ తేదీన హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ప్రాంగణంలో యువజనుల సైన్స్‌మేళాను నిర్వహించారు. పోటీల్లో మడికొండ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఎస్.శ్రీలేఖ, స్నేహిత రూపొందించి స్మార్ట్ స్కూల్ ప్రాజెక్టు స్మార్ట్ స్కూల్ ప్రాజెక్టు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి గెలుపొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గైడ్ టీచర్‌ను ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

జిల్లా యువజన ఉత్సవాల్లో ప్రతిభ

విద్యారణ్యపురి: ఈనెల 24న జిల్లా యువజన, క్రీడల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో గ్రూప్ డ్యాన్స్ విభాగంలో హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈమేరకు జిల్లా యువజన క్రీడల సంక్షేమ అధికారి అశోక్ నుంచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. కాగా, వారిని కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆర్.ప్రవీణ్‌కుమార్, ఎస్.శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది బుధవారం అభినందించారు.

నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపు



వరంగల్ అర్బన్: అభివృద్ధి పనుల్లో నాణ్యత మేరకు బిల్లుల చెల్లింపులు జరుగుతాయని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. బుధవారం వరంగల్‌లోని 28వ డివిజన్ హంటర్ రోడ్డు ప్రాంతం 100 ఫీట్ రోడ్ వద్ద నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు సాయినగర్ ప్రాంతంలో నిర్మించిన డ్రెయినేజీని కమిషనర్ కొలతలు వేయించారు. ప్రమాణాలు పాటించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. టెండర్ నిబంధనల మేరకు పనులు పూర్తి చేయాలని లేకపోతే బిల్లుల్లో కోతలు పెడతామన్నారు. ఈతనిఖీల్లో ఈఈ శ్రీనివాస్, డీఈలు రాజ్‌కుమార్, రంగారావు, కృష్ణమూర్తి, ఏఈలు సతీశ్, హరికుమార్, మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఎస్ఈగా రాజయ్య

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ ఈఈ రాజయ్యకు ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బల్దియా ఈఈ రాజయ్య.. ఇన్‌చార్జ్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

కాజీపేట అర్బన్: ప్రజా ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయమని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. 31వ డివిజన్ న్యూశాయంపేట పరిధిలో నందనార్ మాల కల్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధుల నుంచి భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు వేల్పుల మోహన్ రావు, సురేందర్, సరళ, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలతో పాటు ఉద్యోగావకాశాలు

హన్మకొండ: పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అనేక మందికి రోహిణి ఆస్పత్రి ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆధునీకీకరించిన హనుమకొండ సుబేదారిలోని రోహిణి ఆస్పత్రిని ఎమ్మెల్యే బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు అందరికి సమానంగా అందాలన్నారు. రోహిణి ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ అందించేందుకు కృషి చేస్తానన్నారు. తొలుత రోహిణి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ బుచ్చిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ క్రాంతిరావు, మెడికల్ సూపరింటెండెంట్ జె.సుధాకర్ రెడ్డి వివరించారు.

ప్రభుత్వ వర్సిటీల భూములను రక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రావణ్

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల భూములను పరిరక్షించాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ డిమాండ్ చేశారు. కేయూలోని గెస్ట్‌హౌస్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూముల కబ్జాలతో భవిష్యత్ తరాలు విద్యకు దూరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూముల కబ్జాలో యూనివర్సిటీకి చెందినవారు కూడా ఉండటం శోచనీయని విమర్శించారు. కోకన్వీనర్ గణేష్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎస్ఏ బాధ్యులు ఉప్పుల శివ, మహేష్, సాయిరాం, రవి, శివ, అశోక్, చరణ్, అరుణ్, ఉమేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం



కాజీపేట: మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయశ్రీ



చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రోహిత్

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి కాలనీలో పోషణ మాసోత్సవాన్ని కార్పొరేటర్ విజయశ్రీ బుధవారం ప్రారంభించారు. ఈమేరకు పిల్లల ఎత్తు, బరువును గుర్తించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, సీఓ జ్యోతి, ఏఎన్ఎం వినోద, ఆశ వర్కర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, సంగీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో వైద్య శిబిరం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పెద్దమ్మగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏనుగులగడ్డలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ పాల్గొని చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారులు వయస్సుకు తగిన బరువు ఉండేలా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. బరువు తక్కువగా ఉంటే పౌష్టికాహారాన్ని అందించాలని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల వరకు తల్లి పాలు పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

'ఎంఈఓలు'గా ఉత్తర్వులివ్వడం సరికాదు

విద్యారణ్యపురి: అన్ని మండలాల్లో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను ఎఫ్ఏసీ ఎంఈఓలుగా నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటీఏ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి ప్రకాశ్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు పోరెడ్డి బుచ్చిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం రవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఎంఈఓలుగా పదోన్నతులు కల్పించి గతంలో కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లైటింగ్‌ను పునరుద్ధరించాలి

హసన్‌పర్తి: గోపాలపురం ఊర చెరువు నుంచి సమ్మయ్య నగర్ మధ్యలో తొలగించిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను పునరుద్ధరించాలని ప్రజాతంత్ర ఆలోచన వేదిక సభ్యులు కోరారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాడకేను బుధవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఆలోచన వేదిక ప్రతినిధులు తుపాకుల దశరథం, మీసాల రమేష్, మంత్రి ప్రభాకర్, పింగిలి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుపై ఫిర్యాదు

మడికొండ: మడికొండ శివారులోని డంపింగ్ యార్డు సమస్యపై హైదరాబాద్‌లోని తెలంగాణ సెక్రటేరియట్‌లో గ్రామానికి చెందిన పల్లవు మల్లికార్జున్, స్థానికులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డు నుంచి వెలువడే పొగతో మడికొండతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈమేరకు డంపింగ్ యార్డు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్‌ను కోరారు. గ్రామస్తులు రాజు, రమేష్, వీరేష్, నాగరాజు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో బీజేపీ బలోపేతం

ఖిలా వరంగల్: సభ్యత్వ నమోదుతోనే బీజేపీ మరింత బలోపేతం అవుతుందని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సూచించారు. ఈమేరకు వరంగల్ 32, 40వ డివిజన్లలోని ఉర్సు కరీమాబాద్‌లో బీజేపీ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, రాజ్‌కుమార్, రాజు, అజయ్‌గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

కాశిబుగ్గ: భారతీయ జనతా పార్టీతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. 21వ డివిజన్‌లోని పలు కాలనీల్లో జరుగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, వెంకట్ గౌడ్, మహేష్, నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

ఖిలా వరంగల్: డివిజన్ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి అన్నారు. వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని ప్రగతినగర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా నామకరణం చేసిన ప్రగతినగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో భూక్య వీరన్న, ఎండీ.ఖలీల్, వెంకన్న, బద్రు, శ్రీనివాస్, విజయ్, శ్రీను, కుమారస్వామి, విజయచారి, రఘు, సాయి, కృష్ణ, రవిచంద్ర, సుతారి భాస్కర్, గుగులోతు సురేష్ పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ జేఏసీ కమిటీ ఎన్నిక

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ జేఏసీ కార్యవర్గాన్ని బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో కోర్ కమిటీ సమావేశంలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొట్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బాకం సంతోష్ కుమార్, జేఏసీ గౌరవ అధ్యక్షుడిగా బిర్రు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా బొట్ల భిక్షపతి మాదిగ, ఏల్పుల ధర్మ రాజు, కోశాధికారిగా కట్కూరి స్వర్జన్ రాజు, సెక్రటరీగా బానోతు బాలు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రాజారపు భాస్కర్, పుల్ల రమేష్, జన్ను ప్రకాష్, జీవన్, పాశం రవి, సత్యం, మేకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్టీఆర్‌నగర్ గ్రామ కమిటీ ఎన్నిక

వరంగల్: కాంగ్రెస్ 14వ డివిజన్‌లోని ఎన్టీఆర్‌నగర్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఈర్ల రాజేందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎస్కే సైజాజీ, యూత్ విభాగం అధ్యక్షుడిగా కస్తూరి భరత్ ఎన్నికయ్యారు. ఈమేరకు కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు పిట్ట నగేష్, కస్తూరి భరత్, శైజాజీ, ఏలేంద్ర, భిక్షపతి, వినయ్, పూర్ణచందర్, సుధీర్, రాజబాబు, మధు, శోభ పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

హన్మకొండ కల్చరల్ / కాశిబుగ్గ: దేవాలయాల్లో హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రభుత్వాలు కాపాడాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్ పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానంలో పరమ పవిత్రమైన శ్రీవారి లడ్డూలను కల్తీ నెయ్యితో చేయడం, వాటిలో జంతువుల అవశేషాలు ఉండటం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. ఈమేరకు వరంగల్ కాశిబుగ్గ జంక్షన్‌లో రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సనాతన ధర్మ ద్రోహుల దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి రాజు, బండి సుజాత, జిల్లా అధ్యక్షులు ఆకుల సంతోష్‌కుమార్, సుభాష్, శ్రీకాంత్, రాజేంద్రరెడ్డి, నగేష్, సతీష్, రాజు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పల్లె దవాఖాన వైద్యులు

ఎంజీఎం: రాష్ట్ర వైద్యా ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహను జిల్లా పల్లె దవాఖాన అసోసియేషన్ ప్రతినిధులు హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న జ్వర సర్వే, సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, జాతీయ కార్యక్రమాల నిర్వహిస్తున్న తీరును మంత్రికి వివరించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రవికుమార్, సెక్రటరీ అరుణ్‌కుమార్, వీరేంద్రనాథ్, రవికుమార్, దశరథ్, సురేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన నాయకులు

హన్మకొండ కల్చరల్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిశారు. ఈమేరకు ఆయనకు మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, నాయకులు గుదిమెళ్ల శ్రీనివాసాచారి, తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

హన్మకొండ చౌరస్తా: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి 5వ డివిజన్ నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొల్లెపెల్లి చందర్, నారాయణగిరి రాజు, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ తరలిన బీఆర్ఎస్ కార్యకర్తలు

కాజీపేట: బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కార్యకర్తల సమావేశానికి కాజీపేట ప్రాంత నాయకులు ప్రత్యేక వాహనాల్లో బుధవారం తరలి వెళ్లారు. ఈమేరకు రైతు బంధు జిల్లా కమిటీ మాజీ సభ్యుడు సుంచు కృష్ణ జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో అయ్యాల దానం, సుంచు రఘురాం, పాము రాజేష్, వెనిశెట్టి రఘు, బస్వా యాదగిరి, కల్యాణ్, శృంగారపు భిక్షపతి పాల్గొన్నారు.

సీపీని కలిసిన నర్మెట ఇన్‌స్పెక్టర్

వరంగల్ క్రైం: నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.అబ్బయ్య బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు సీపీకి పూల మొక్క అందజేశారు.

కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు

వరంగల్ అర్బన్: బల్దియా పరిధిలోని మున్సిపల్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. కార్మికులకు పీపీ కిట్లు, యూనిఫాం, పుష్ కాట్స్, చీపుర్లు, సబ్బులు, నూనెలు, రక్షణ పరికరాలు అందజేయాలని కోరారు. కనీస వేతనం రూ.19,500 అందజేయాలని సూచించారు.

మార్కెట్‌లో దారికి అడ్డంగా టమాట వ్యాన్



మాట్లాడుతున్న మార్కెట్ కార్యదర్శి నిర్మల

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని ప్రధాన రహదారిపై అడ్డంగా పెట్టిన టమాట డీసీఎం వ్యాన్ తీయాలని కోరినందుకు మార్కెట్ అధికారులపై సదరు వ్యాపారి ఎదురుతిరిగినట్లు తెలిసింది. బుధవారం ఉదయం 4గంటలకు మార్కెట్‌లో టమాట డీసీఎం వ్యాన్‌ను గేటుకు అడ్డంగా రోడ్డుపై నిలపారు. ఆ లారీని కూరగాయల మార్కెట్ సూపర్‌వైజర్ మురళి తీయాలని సూచించారు. దాంతో సదరు వ్యక్తి తీయనని తేల్చిచెప్పాడు. ఈ విషయాన్ని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.నిర్మల దృష్టికి తీసుకెళ్లారు. ఆమె చెప్పినా కూడా పట్టించుకోకుండా వాదించడంతో కలెక్టర్ సత్యశారదా దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం.

ఎస్పీ బాలుకు ఘన నివాళి



హన్మకొండ కల్చరల్: గాన గాంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నాలుగో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని పద్మాక్షి గుట్ట సమీపంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ చిత్రపటానికి ఓరుగల్లు గాయని గాయకులు పూలమాలలు వేసి, పాటలు పాడి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీవీ రమేష్, నిమ్మల శ్రీనివాస్, చంద్రశేఖర్, సాగంటి మంజుల, పరమేశ్వరి, స్వప్న, చంద్రప్రభాకర్, గబ్బెట సుధాకర్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.